## పత్రికా ప్రకటన

## ఆస్థి కొరకు మరియు వివాహేతర సంబందం వద్దు అని హితవు చెప్పినందుకు హత్య

ది. 26-12-2017 రాత్రి సుమారు 10 గంటలకు గుంటూరు నివాసి అయిన కర్లపూడి శోభన్ బాబు తన తండ్రి అయిన కర్లపూడి చిన్న రావు, వయసు 65 సం. లు విజయవాడ శాంతినగర్ లో నివాసం ఉంటూ, ఆ రోజు చనిపోయినట్లు తనకి తెలియగా వచ్చి చూడగా తన తండ్రి ముఖం పై మరియు మెడ పైన గాయాలు ఉండటం చూసి, తన తండ్రి తో కలిసి ఉంటున్న రెండవ భార్య యొక్క చిన్న కోడలు అయిన నజీమూన్నీసా ఆమెకు ఉన్న వివాహేతర సంబందం కలిగి ఉన్న వ్యక్తి తో కలిసి ఆస్తి కోసం తన తండ్రి ని చంపి, సాక్ష్యాలు లేకుండా చేసి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన రిపోర్ట్ పై నున్న పోలీసు స్టేషన్ నందు క్రయిమ్ నం.531/2017 u/s 302, 201 r/w 34 IPC కేసు నమోదు చేసి నున్న పిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు శ్రీమతి సహేరా విచారణ చేపట్టారు.

**వివరాల్లోకి వెళ్తే :** మృతుడు చిన్నా రావు కి మొదటగా గుంటూరు జిల్లా వాసి అయిన నాగేంద్రమ్మ అను ఆమెతో వివాహం జరిగి, ముగ్గురు సంతానం (ప్రభాకర్, వెంకట రత్నం & శోభన్ బాబు) ఉన్నారు. మృతుడు సుమారు 25 సంవత్సరాల క్రతమ్ బుజ్జులు @ sk మీరాబి అను ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్య ని వదిలి విజయవాడ వచ్చి ఆమెనె తన రెండవ భార్య గా వ్యవహరిస్తూ జీవిస్తున్నాడు. బుజ్జులు కి మృతుని తో సంభందం ఏర్పడక ముందే ఆమెకు ఒక కుమార్తె, 3 కుమారులు సంతానం కలరు. మృతుడు తన రెండవ భార్య బుజ్జులు తో, బుజ్జులు యొక్క చివరి సంతానం అయి చనిపోయిన కరీముల్లాహ్ యొక్క భార్య అయిన Sk. నజీమూన్నీసా తన ఇద్ధరి ఆడపిల్లలతో కలిసి ఉంటున్నారు. సుమారు ఒక సంవత్సరం క్రతమ్ బుజ్జులు చనిపోయినప్పటి నుండి నజీమూన్నీసా వాంబే కాలనీ కి చెందిన బేవర సాంభ మూర్తి @ శివ అను వ్యక్తితో అక్రమ సంబందం ఏర్పడింది. సదరు శివ మృతుని ఇంటికి వచ్చి వెల్లుచున్నందున మృతుడు నజీమూన్నీసా ని మందలించాడు. అయిన ఆమె ప్రవర్తన లో మార్పు రాకపోయేసరికి మృతుడు తన ఇంటిని తన స్వసంతానం కి రాస్తాను అని హెచ్చరించాడు. ఈ క్రమంలో తన అక్రమ సంబందాన్ని వదులుకోలేని నజీమూన్నీసా, ఆస్తి ఎక్కడ దక్కకుండ పోతుందో అని భయపడి తన భర్త యొక్క పెద్ధ అన్న ఇన Sk. షుకూర్ అతని భార్య పర్వీన్ లకు విషయం తెలియచేసి నలుగురు కలిసి కుట్ర పన్ని ది. 25-12-2017 వ తేదీన రాత్రి నజీమూన్నీసా తన చిన్నా కూతురు సహాయంతో మత్తు బిళ్ళలు మందులో కలిపి మృతునికి ఇచ్చి, మత్తు లోకి జారుకున్న తరువాత వచ్చిన శివ నజీమూన్నీసా తో కలిసి, తన గది లో మత్తు లో నిదిరిస్తున్న మృతున్ని గుడ్డ తో మెడ చుట్టూ బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపినారు. ఆ సమయం లో నజీమూన్నీసా చిన్న కూతురు గది బయట కాపలా గా ఉన్నది. ఈ రోజు అనగా ది. 29-12-2017 ఉదయం నలుగురు ముద్ధాయిలు మరియు ఒక చట్టం తో సంఘర్షించ బడిన పాపలను నున్న పోలీసు స్టేషన్ CI శ్రీమతి సహేరా అరెస్ట్ చేసినారు.